రైతులు ఆత్మహత్య చేసుకుంటుంటే పండుగలా?

● సీఎం రేవంత్‌కు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ ప్రశ్న

యాదగిరిగుట్ట, డిసెంబర్1 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రంలో 573 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మహబూబ్ నగర్‌లో రైతు పండుగ నిర్వహించారా? అని సీఎం రేవంత్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఒకవైపు రైతుబంధు లేక, గిట్టుబాటు ధర రాక, కరెంటు సరిగా ఇవ్వక అన్నదాతలు నానా ఇబ్బందులు పడుతుంటే.. కాంగ్రెస్ పార్టీ రైతు పండుగ చేసుకోడంతో జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవ చేశారు. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌కే చెందుతుందని చెప్పారు. రూ. 40 వేల కోట్ల రుణమాఫీకి కేవలం రూ.17 వేల కోట్లు మాత్రమే చేసినట్లు తెలిపారు. అనేక ఆంక్షలు పెట్టి ఇంకా రైతులకు రూ. 18 వేల కోట్లు బాకీ పడినట్లు పేర్కొన్నారు. రైతు భరోసా ఇచ్చావా? రైతు బీమా ఇచ్చావా? కౌలు రైతులకు ఆర్థికసాయం, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఇచ్చావా? రైతుబీమా ఏ ఒక్క రైతుకైనా అమలైందా? ఎందుకు రైతు పండుగను జరుపుకున్నావో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తానని చెప్పి మాటమార్చి ఇప్పుడు సన్నవడ్లకే ఇస్తామని రైతులను మోసం చేసిన సంగతి ప్రజలు గమనిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర రూ. 2300 ఇవ్వాల్సింది పోయి రైస్ మిల్లర్లు, ప్రభుత్వంతో కుమ్మక్కై కేవలం రూ.1800 ధర ఇవ్వడం సిగ్గు చేటని చెప్పారు. అబద్ధం చెప్పడానికైనా సీఎం రేవంత్‌రెడ్డికి సిగ్గుండాలని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని గద్దె దించేందుకు రైతుల పక్షాల బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని హెచ్చరించారు.

బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడిగా వంశీగౌడ్

వంశీగౌడ్‌కు నియామకపత్ర అందిస్తున్న తుంగ బాలు

బీబీనగర్, డిసెంబర్ 1 : బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడిగా పచ్చిమట్ల వంశీగౌడ్‌ను నియమించారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, జిల్లా అధ్యక్షుడు ఒగ్గు శివకుమార్ ఆదివారం వంశీగౌడ్‌కు నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేశ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎండీ మున్నా, నాయకులు చేమ వెంకటేశ్, ప్రభాకర్, ఆకుల సాయి కుమార్, మహేశ్ పాల్గొన్నారు.

కేసీఆర్ సినిమా ఉచిత ప్రదర్శన

కేసీఆర్ సినిమా చూసిన అనంతరం థియేటర్ ఎదుట మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి అర్బన్, డిసెంబర్ 1: తెలంగాణ ఉద్యమంలో ప్రథమ పాత్ర పోషించి కేసీఆర్ సచ్చుడో–తెలంగాణ వచ్చుడో అనే ట్యాగ్ లైన్‌తో మాజీ సీఎం కేసీఆర్ వీరాభిమాని, ప్రముఖ నటుడు రాకింగ్ రాకేశ్, కేశవ చంద్ర రామావత్ ఆధ్వర్యంలో తీసిన కేసీఆర్ సినిమాను బీఆర్ఎస్ పార్టీ మండల విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని వసుంధర థియేటర్‌లో ఆదివారం ఉచితంగా ప్రదర్శించారు. పార్టీ మండలాధ్యక్షుడు జనగాం పాండు మాట్లాడుతూ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేయడానికి సిద్ధమైన మాజీ సీఎం కేసీఆర్ చేసిన పోరాటాలు, దీక్షను కండ్లకు కట్టినట్టుగా సినిమాలో చూపించారన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తే చెదిరి పోవడానికి చేతిరాతలు, చేసిన బొమ్మలు కావని ప్రజల గుండెల్లో వెలసిన చిత్రమన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్, యువజన విభాగం మండలాధ్యక్షుడు నాగేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి పోల ప్రవీణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు మధు, సందీప్, మధుసూదన్‌రెడ్డి, జనగాం మహేశ్, శ్యామల చందు, ఇటుకల బాను, భిక్షపతి, శ్రీను, గోపి, రాజశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

ఆలేరు టౌన్, డిసెంబర్ 1 : పట్టణ కేంద్రంలోని గిరిజన బాలుర హాస్టల్ విద్యార్థులకు మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం దుప్పట్లను పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు కొండ్రాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుమారు 35 మంది విద్యార్థులకు దుప్పట్లను అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు కూళ్ల నర్సింహు, ప్రధాన కార్యదర్శి తుంగ కుమార్, కోశాధికారి చిక్క శ్రవణ్ కుమార్, దూసరి మురళి, రాజేందర్‌రెడ్డి, పాండు, చంద ఉపేందర్, ఆంజనేయులు, కేతావత్ క్రాంతి నాయక్, గాజుల వెంకటేశ్, రమేశ్ ఉన్నారు.

కాంగ్రెస్‌ది అబద్ధపు గ్యారెంటీల గారడీ : శ్రీనివాస్

తుర్కపల్లి, డిసెంబర్ 1 : కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పి ఆరు గ్యారెంటీల పేరిట గారడీ చేస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. అబద్ధాల గ్యారెంటీలను నిరసిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఆదివారం మండలంలోని మాధాపురం నుంచి తుర్కపల్లి వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

'స్వీట్‌హౌజ్‌ను సీజ్ చేయాలి'

తుర్కపల్లి, డిసెంబర్ 1 : మండలంలోని మాధాపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఓ స్వీట్ హౌజ్‌లో కల్తీనూనెతో ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారని ఆరోపిస్తూ.. అధికారులు విచారణ చేపట్టి సీజ్ చేయాలని గ్రామస్తులు ఆదివారం డిమాండ్ చేశారు. ఇతర ప్రాంతాల నుంచి పెద్ద మొత్తంలో కల్తీ నూనె తీసుకొచ్చి గ్రామంతో పాటు తుర్కపల్లి, బొమ్మలరామారం మండలంలోని పలు స్వీట్‌హౌజ్‌లకు నూనెను సప్లయ్ చేస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అధికారులు స్పందించి విచారణ జరిపి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సర్వే 98శాతం పూర్తి

ఆత్మకూరు(ఎం), డిసెంబర్1 : మండలంలోని అన్ని గ్రామాల్లో సమగ్ర ఇంటింటి సర్వే 98 శాతం పూర్తయినట్లు ఎంపీడీఓ రాములునాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం సర్వే తీరును ఆయన పరిశీలించి మాట్లాడారు. స్టిక్కర్ అతికించి సర్వే చేయకపోతే యజమానులు సమాచారం అందివ్వాలని ఎంపీడీఓ తెలిపారు.

గురువులే మార్గదర్శకులు

● ప్రభుత్వ విప్ బీర్ల, మాజీ విప్ సునీతామహేందర్‌రెడ్డి

మాధవరెడ్డి – జమునను సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మాజీ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి తదితరులు

ఆలేరు టౌన్/రాజాపేట, డిసెంబర్ 1 : తల్లిదండ్రుల తర్వాత గురువులే తమకు మార్గదర్శకులు అని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మాజీ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని దినేశ్ గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పెంటమర్తి మాధవరెడ్డి–జమున ఉద్యోగ విరమణ, అభినందన సభలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలో నేర్పిన విద్యా బుద్ధులే తమను ఈ స్థాయికి తీసుకొచ్చాయన్నారు. తల్లిదండ్రులు క్రమశిక్షణ నేర్పితే, ఉపాధ్యాయులు విద్యాబుద్ధులు నేర్పిస్తారని పేర్కొన్నారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మానవ అభ్యున్నతి కోసం బీజాలు పడుతాయని చెప్పారు. గురువులు చెప్పిన చదువుతోనే ఆరోజుల్లో ఎల్ఎల్‌బీ పూర్తి చేసి రాజకీయ రంగంలోకి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు సుధాకర్ రెడ్డి, పూల రవీందర్, ఎంఈఓలు జంగిటి కృష్ణ, వంచ ఉపేందర్‌రెడ్డి, బల్ల దామోదర్, చందా రమేశ్, ఉపాధ్యాయులు మందసోమ రాజు, రాములు, చింతకింది మల్లయ్య, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడి ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశం సందర్భంగా జిల్లాలోని కీలక నాయకులందరు ఒకే వేదికపై కలుసుకొని ఒకరికొకరు పొగుడుకోవడంతో కార్యకర్తలు సంబురపడుతున్నారు.

ఎయిడ్స్‌కు నివారణ ఒక్కటే మార్గం : ఏసీ వీరారెడ్డి



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి అర్బన్, డిసెంబర్ 1: ఎయిడ్స్ వ్యాధికి మందులేదని, నివారణ ఒక్కటే మార్గమని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వం ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు రూ.2016 అందజేస్తుందని తెలిపారు. వ్యాధి సోకిన వారికి ఏఆర్‌టీ ముందులు వాడడం వల్ల జీవిత కాలాన్ని పొడిగించవచ్చునని, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.మనోహర్ అన్నారు. ఎయిడ్స్ రంగంలో ల్యాబ్ టెక్నిషియన్‌గా పనిచేస్తున్న ఎన్.నర్సింహతో పాటు సేవలు అందించిన సిబ్బందికి అవార్డులు, ప్రశంస పత్రాలను అందించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు రామకృష్ణ, వీణ, టి.సాయి, శోభ, డిప్యూటి డీఎంహెచ్‌ఓ డాక్టర్ శిల్పిని, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ కిష్టయ్య వర్ధంతిని అధికారికంగా జరుపాలి

● కానిస్టేబుల్ ప్రసాద్

ఆలేరు రూరల్ : కొలనుపాకలో పోలీస్ కిష్టయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న యూత్ నాయకులు

భూదాన్ పోచంపల్లి : పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘ ప్రతినిధులు

ఆలేరు టౌన్, డిసెంబర్ 1 : పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా జరుపాలని తెలంగాణ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా కో ఆర్డినేటర్, కానిస్టేబుల్ బండారి ప్రసాద్ కోరారు. పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వద్ద కిష్టయ్య వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సర్వీస్ రివాల్వర్‌తో ఆత్మబలిదానం చేసుకున్న మహోన్నత వ్యక్తి కిష్టయ్య అని కొనియాడారు. పొన్నం బాలయ్య, మత్స్య శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, శివ, భాస్కర్, ఎల్లయ్య, సందీప్, శ్రీనివాస్ ఉన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాకలో గల పోలీస్ కిష్టయ్య విగ్రహానికి పెద్దమ్మ ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. యూత్ అధ్యక్షుడు కర్రె సునీల్, ఎల్మా కనకరాజు, గుండెల మహిపాల్, కనకయ్య, కరుణాకర్ ఉన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు పులి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి పాండవుల భిక్షపతి, బత్తెం బాలరాజు, పిట్టల జయరాములు, అంకిరెడ్డి బాలయ్య, రామ జగదీశ్, కర్రె కనకయ్య, ఉచ్చంతల మల్లేశ్, పండుగ రమేశ్, నరసింహులు సంపత్ పాల్గొన్నారు.

గుండాల : ముదిరాజ్ మహాసభ నాయకుడు నాగారపు రమేశ్ ఆధ్వర్యంలో సత్యనారాయణ, రాజు, లక్ష్మయ్య, యాకన్న, రాజు, లక్ష్మి కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర నారాయణ నర్సయ్య, ఆంజనేయులు, కనకయ్య, శ్రీను, రాములు నివాళులర్పించారు.

మోటకొండూర్ : మండల ముదిరాజు సంఘం నాయకులు భువనగిరి ఎల్లయ్య, భిక్షపతి, మానెగల్ల విక్రమ్, చొప్పరి మొగులయ్య, దాసరి నాగరాజు, భువనగిరి నర్సింగరావు, నరేశ్, సిద్ధులు నివాళులర్పించారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద మండల ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు శెట్టి శ్రీనివాస్, గుండ్ల భాస్కర్, బసవయ్య, జినుకల యాదగిరి, చింతల రామచంద్రం, వనం అశోక్ పాల్గొన్నారు.

నేడు వర్చువల్‌గా నర్సింగ్ కాలేజీ ప్రారంభం : కలెక్టర్

భువనగిరికలెక్టరేట్, డిసెంబర్ 1 : ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి నేడు వర్చువల్‌గా నర్సింగ్ కాలేజీని ప్రారంభించనున్నట్లు కలెక్టర్ హనుమంతరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరికి సంబంధించి మధ్యాహ్నం 3:30 గంటలకు ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ, పారా మెడికల్ కాలేజీ, ట్రాన్స్ జెండర్ క్లినిక్‌లను వర్చువల్‌గా ప్రారంభించే కార్యక్రమాన్ని పగిడిపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉదయం 11.00 గంటలకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు డీఈఓ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

ఆత్మకూరు(ఎం) : మొరిపిరాలలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 1 : మండలంలోని మొరిపిరాలలో కొమురెల్లి నర్సిరెడ్డి తల్లి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందినది. విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు బద్దం సత్తిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఇందిరారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

సిమెంట్ పరిశ్రమను రద్దు చేయాలని కిషన్‌రెడ్డికి వినతి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న పల్లపు దుర్గయ్య

రామన్నపేట, డిసెంబర్ 1 : మండల కేంద్రంలో అదానీ గ్రూప్ ఏర్పాటు చేసే అంబుజా సిమెంట్ కంపెనీని రద్దు చేయించాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బీజేపీ మండలాధ్యక్షుడు పల్లపు దుర్గయ్య కలిసి వినతిపత్రం అందించారు. అలాగే మండలకేంద్రంలో నారయాణాద్రి ఎక్స్‌ప్రెస్ రైల్‌ను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. నాయకులు రాజ్‌కుమార్, భాషకర్ల నరేందర్‌రెడ్డి, రమేశ్, నరేశ్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 1 : మండల కేంద్రంలోని బాలాజీ విజ్ఞానమందిర పాఠశాలలో 2007–08 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు లొడి భాస్కర్‌గౌడ్, నర్సింహ, వెంకటస్వామి, వెంకట్‌రెడ్డి, విద్యార్థులు రాంరెడ్డి, మల్లేశం, నర్సింహారెడ్డి, కిరణ్, స్రవంతి, మమత పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ 65పై లారీ బోల్తా

చౌటుప్పల్‌రూరల్, డిసెంబర్ 1 : మండలంలోని ఖైతాపురం గ్రామ పరిధిలో ఎన్‌హెచ్65పై ఆదివారం కేఏ 5659 నంబర్‌గల లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా హైదరాబాద్‌లోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. లారీ రోడ్డుకు అడ్డంగా పడటంతో కొన్ని నిమిషాలపాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

కారు లోయలోకి దూసుకుపోయి యువకుడు మృతి

నవీన్‌రెడ్డి (ఫైల్)

చౌటుప్పల్‌రూరల్, డిసెంబర్ 1 : మండలంలోని పెద్దకొండూరు గ్రామ శివారులో కారు అదుపుతప్పి లోయలోకి దూసుకుపోయి యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన బానాల నవీన్‌రెడ్డి (30) ఆదివారం తన మారుతి షిఫ్ట్ కారులో వ్యక్తిగత పని నిమిత్తం చౌటుప్పల్ పట్టణానికి వెళ్లి గ్రామానికి తిరుగు ప్రయాణంలో కొమరెల్లి ప్రతాప్‌రెడ్డి వ్యవసాయ బావి వద్దకు రాగానే కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న లోయలోకి దూసుకుపోయింది. అటుగా వెళ్తున్న గ్రామస్తులు గమనించి కారు అద్దాలు ధ్వంసం చేసి నవీన్‌రెడ్డిని చౌటుప్పల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి సోదరుడు బానాల విజయ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణ తెలిపారు. అయితే నవీన్‌రెడ్డికి కొద్దిరోజుల క్రితమే వివాహం జరిగింది.

జడ్జి కారును ఢీ కొట్టిన గుర్తుతెలియని వాహనం

చౌటుప్పల్‌రూరల్, డిసెంబర్ 1 : ఖమ్మం జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కారును ఆదివారం చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. కారు కుడి వైపు నుంచి భారీ వాహనం డ్యాష్ ఇవ్వడంతో దెబ్బతిన్నది. కారు డ్రైవర్ పి.వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

చౌటుప్పల్‌రూరల్, డిసెంబర్1 : పట్టణ పరిధిలోని వలిగొండ రూట్‌లో ఆదివారం రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు.. యాదాద్రి భువనగిరి జిల్లా జనంపల్లికి చెందిన అక్కెనపల్లికి నరేశ్(35) వ్యక్తిగత పని నిమిత్తం బైక్‌పై స్వగ్రామానికి వెళ్లి తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా చౌటుప్పల్ పట్టణం వెంకటేశ్వర ఆలయం వద్దకు రాగానే బొలేరో వాహనం వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో నరేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రుడిని హైదరాబాద్‌కు తరలించారు. నరేశ్ తండ్రి పాండయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 1 : పేకాట స్థావరంపై ఎస్ఓటీ, రూరల్ పోలీసులు దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.21,610 నగదు, 8సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ సంతోశ్‌కుమార్ ఆదివారం తెలిపారు. వివరాలు.. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులో పేకాడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఓటి, రూరల్ పోలీసులు దాడి చేసి నాగేందర్, నర్సింహ, శంకర్, సత్తయ్య, వెంకన్న, బాల్‌నర్సింహ, రాజమల్లు అనే ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అయ్యప్పస్వామి మహాపడిపూజ

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

అయ్యప్ప స్వామికి మొక్కుతున్న భక్తులు

భువనగిరి అర్బన్, డిసెంబర్ 1 : పట్టణంలోని గంజ్ మార్కెట్ యార్డులో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 12వ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమాన్ని శనివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. స్వామికి కలశ పూజ, పంచామృతాభిషేకాలు, పడిమెట్టు దీపాలు వెలిగించి పడిపూజను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మాయ ధశరథ, కౌన్సిలర్లు చెన్న స్వాతి, తంగళ్లపల్లి శ్రీవాణి పాల్గొన్నారు.

మాలల సింహగర్జన సభకు తరలిన నాయకులు

గుండాల : వెల్మజాల నుంచి సభకు వెళ్తున్న నాయకులు

గుండాల, డిసెంబర్ 1 : హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం జరిగిన మాలల సింహగర్జన సభకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాల మహానాడు నాయకులు తరలివెళ్లారు. వారిలో వెల్మజాల మాజీ సర్పంచ్ మేకల రమేశ్, కొర్న శ్రీమన్‌రాజ్, నీరటి పురుషోత్తం, బాదె భాస్కర్, కాపర్తి దానియేలు, సురేశ్, కొర్న సురేశ్ నాయకులున్నారు.

మోత్కూరు : హైదరాబాదులోని పరేడ్ మైదానంలో ఆదివారం జరిగిన మాలల సింహగర్జన సభకు మండలం నుంచి మాలలు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణతో దళితుల్లో వర్గ విభేదాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. గుంటి ఆనందం, రామనర్సయ్య, రాంప్రసాద్, రమేశ్, యాదగిరి పాల్గొన్నారు.

గ్రంథాలయానికి చేయూతనందించాలి : నిర్మల

ఆత్మకూరు(ఎం) : రాఘవాపురంలో ప్రభుత్వ ఉద్యోగులు, దాతలను సన్మానిస్తున్న గ్రంథాలయ నిర్వాహకులు

ఆత్మకూరు(ఎం), డిసెంబర్1: విజ్ఞానాన్ని పంచే గ్రంథాలయ నిర్వాహణ కోసం దాతలు ఆర్థిక సహకారంతో పాటు మంచి పుస్తకాలను బహూకరించి చేయూతనందించాలని అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య రాష్ట్ర నాయకురాలు, ప్రజా గాయని నిర్మల అన్నారు. మండలంలోని రాఘవాపురంలో ఏర్పాటు చేసిన రాఘవాభారతి 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంతో మంది మేధావులను తయారు చేసే శక్తి గ్రంథాలయానికి ఉందని, భుజ బలంకంటే బుద్ధి బలం గొప్పదన్నారు. చేతిలో సెల్‌ఫోన్ ఉంటే తలదించుకుంటామని కానీ చేతిలో పుస్తకం ఉంటే తలెత్తుకోని తిరుగుతామన్నారు. గ్రామంలో యువకులందరూ ఏకమై గ్రంథాలయాన్ని 3 ఏండ్లుగా కొనసాగించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా దాత దొండ పురుషోత్తంరెడ్డిని సన్మానించారు. గ్రంథాలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వంగాల రమేశ్, కాటం నరేశ్, కొంపల్లి వెంకన్న, శ్రవణ్, యతిశ్వర్‌గౌడ్, నయిం, వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి : వెంకటేశ్వరచారి

మాట్లాడుతున్న వెంకటేశ్వరచారి

రామన్నపేట, డిసెంబర్ 1 : కంసాలి, వడ్ల, కంచరి, కమ్మరి, శిల్పి విశ్వ బ్రహ్మణులందరినీ ఒకేకులంగా పరిగణించాలని ఇటీవల హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరచారి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. కె. శ్రీనివాసచారి, ఎ. శ్రీనివాసచారి, చొల్లేటి చంద్రశేఖరచారి, కన్నెకంటి ప్రభాకరచారి, కూరెళ్ల భిక్షమచారి పాల్గొన్నారు.

విద్యార్థులకు 2కే రన్.. వ్యాసరచన